10వ పాఠం ఆగష్టు 29 - సెప్టెంబరు 4

# ఉత్తేజ భరితముగా కలిసి పరిచర్య చేయుట

**సబ్బాతు మధ్యాహ్నము : ఆగష్టు 29**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది కా 1:1,2, 2 నిర్గమ 18:21-25; 1 కొరింథి 12:12-25; అపొ॥కార్య 16:11-15, 40; అపొ॥కార్య 4:31; 12:12.**

**కంఠతవచనం : "వారు కాపరిలేని గొఱ్ఱెల వలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి, కోత విస్తారమే గాని వారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పని వారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను" (మత్తయి 9: 37, 38).**

"సంఖ్యలో బలమున్నది" అని అన్నారు ఒకరు. ఒక విధముగా అది నిజమే. అనుదినము నీవు ఇతరులతో కలిపి వ్యాయామము చేయుటకు ఒక గుంపు జనము ప్రేరేపించినట్లు ఏకాకిగా నీకు అటువంటి స్పందన నీలో కలుగకపోవచ్చును గదా? అనేక మంది ఆరోగ్య సంఘాలలోను వ్యాయామ శాలలోను, సభ్యత్వము తీసుకొని నలుగురితో కలిసి ఎంతో ఆనందముగా వ్యాయామము చేస్తూ ఉంటారు. ఒంటరిగా వ్యాయామము చేయునపుడు అటువంటి ఆనందమును వారు పొందలేరు. అదే విధముగా దేవుడు మనలను సహవాసములో జీవించుట కొరకు సృష్టించాడు. మనము సామాజిక పరముగా బ్రతికే జీవులమైయున్నాము. సామూహికముగా మనము బలపర్చబడినపుడు మన ప్రజ్ఞనంతటిని చూపించుటకు సిద్దపడుదుము. మరీ ముఖ్యముగా ఆధ్యాత్మిక విషయాలలో కూడా ఇది యదార్థమైన సంగతే.

బైబిలంతటిలోను, మన విశ్వాసమును బలపర్చుకొనే పద్దతులలో తక్కువ మంది సభ్యులుగల చిన్న గుంపులలో పని చేయడమనునది కనిపిస్తూ ఉంటుంది. చిన్న గుంపులో సభ్యులముగా ఉన్నపుడు దేవుని వాక్యములో ఉన్న జ్ఞానమును అభివృద్ధిపరచుకొనుటకు మన ప్రార్ధనా జీవితమును లోతైన అనుభవములోనికి తీసుకొని వెళ్ళుటకు మన మొక క్రమపద్దతిలో సాక్ష్యమిచ్చుటకు అవసరమైన వనరులను సమకూర్చుకొనుటకు ఈ చిన్న గుంపులు విజయవంతముగా వారి కార్యకలాపాలను నిర్వహించుకొనగలుగుతారు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ ఒక చిన్న గుంపుగా సువార్త పరిచర్యలో పాల్గొనేవారు. మోషే చిన్న గుంపుగా ఉన్న ప్రజలకు నాయకుడుగా ఉన్నారు. యేసు తన శిష్యులను ఒక చిన్న గుంపుగా ఏర్పాటు చేసుకున్నాడు. అపొస్తలుడైన పౌలు తన స్నేహితులైన పని వారితో ఒక చిన్న గుంపుగా అప్పటి రోమా ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రాంతాలలో సువార్త పరిచర్య చేయుచు ప్రయాణించాడు.

ఈ వారము మనము అధ్యయనము చేయబోవు పాఠములో బైబిలు ప్రాతిపదికన చిన్న గుంపుల కున్న ప్రాధాన్యతపై మన దృష్టిని కేంద్రీకరించబోవుచున్నాము. మరియు ఉత్తేజభరితముగా చిన్న చిన్న గుంపులతో కలిసి ఎట్లు పని చేయాలో తెలుసు కొనబోవుచున్నాము.

–సెప్టెంబరు 5, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుట ఈ వారమంతయు చదివి సిద్ధపడండి.

**ఆదివారం** **ఆగష్టు 30**

## చిన్న సమూహములు : మొదటగా అది దేవుని యొక్క ఉద్దేశము

**ఆది కాం 1:1,2,26; హెబ్రీ 1:1,2; ఎఫెసి 3:8,9 చదువుడి. దైవత్వములో ఉన్న ఐక్యతను గూర్చి ఈ వాక్యాలు ఏమి బయలుపర్చుచున్నవి?**

---------------------------------------------

---------------------------------------------

తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు కలిసి సృష్టి కార్యములో పాల్గొన్నారు. ఒక్కొక్కసారి వేర్వేరు విధులున్నవి. అయితే విడదీయలేని బంధముగా కలిపి వారు పని చేసారు. తండ్రి నిపుణుడైన రూపశిల్పి, గొప్ప నిర్మాణకర్త. తండ్రి యొక్క ప్రణాళికలకు కార్యశీల ప్రతినిధిగా యేసు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఏకస్వరత్వము మరియు ఏక భావము కలిగి సృష్టి యావత్తు కార్యమును చేసెను. అంతటి గొప్ప శక్తిగల అస్వాభావికమైన కార్యమును జరిగించడమును గూర్చి గ్రహించడము మన పరిమితులకు మించినదై యున్నది. యధార్ధముగా ఉనికిలో ఉన్న విశ్వము మరియు ఈ లోకమును మాత్రము స్పష్టముగా గ్రహించగలము. అయితే వీటన్నిటిని దేవుడు తానే స్వయముగా సృజించెను (రోమా 1:18–20 చూడుడి).

చిన్న సమూహములు అనే తలంపు మొదటగా అది దేవునిదైయున్నది. దేవునికి సంబంధించి నిగూఢమైన లేక మానవులకు అర్ధము కాని అనేక సాదృశ్యములుండగా వాటిని గూర్చి ఆలోచించేటప్పుడు మనము జాగ్రత్త వహించవలసియున్నది. ఇది ఒక లోతైన ఆలోచన కాకపోయినను, మానవుని రక్షణకు సంబంధించిన చరిత్రలో తండ్రి కుమార పరిశుద్ధాత్మ అనువారు మొదట ఒక చిన్న సమూహముగా ఏర్పడి యున్నారనే విషయాన్ని చూడగలము. మానవ జాతిని సృష్టించుటలోను మరియు ఆ మానవజాతి పతనమైపోయిన తరువాత దానిని విమోచించుటలోను వారు కలిసి పనిచేసారు.

**యోహాను 10:17, 18ని రోమా 8:11 మరియు 1కొరింథి 15:15తో పోల్చి చూడుడి. “రక్షణ ప్రణాళికలో యేసు యొక్క పునరుత్తానము ఏ విధముగా తండ్రి కుమార పరిశుద్ధాత్మ యొక్క ఐక్యతను నిరూపించుచున్నది?”**

మానవ జాతిని విమోచించాలనే ఏకైక లక్ష్యముతో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ ఒక చిన్న సమూహముగా లేక ఒక చిన్న గుంపుగా ఏకమైనారు. “అనాది సంకల్పములోనే

రక్షణ ప్రణాళిక యొక్క స్థానము స్థిరపర్చబడెను" -ఎలెన్ జి వైట్ క్రైస్తవ విద్య యొక్క మౌలిక విషయాలు పుట 86. సాధ్యమైనంతవరకు ఎంతమంది ప్రజలను రక్షించగలడో అంతమందిని రక్షించుటకున్న ప్రణాళికకు మించిన వేరొక ప్రణాళిక దేవునికి లేదు (1తిమోతి 2:4; 2పేతురు 3:9) చిన్న సమూహాలుగా ఉన్న వారికి ఎన్నో లక్ష్యాలుండి యుండవచ్చును. అయితే తప్పిపోయిన మానవులను తిరిగి యేసు యొద్దకు నడిపించడమే వాటన్నిటి యొక్క ఏకైక లక్ష్యమైయున్నది. చిన్న గుంపులుగా పనిచేయుట వలన మనకు మనము సహాయపడటమే కాకుండా ఇతరులకు కూడా సహాయపడవచ్చును. ఆవిధముగా ఆత్మలను సంపాదించడమే చిన్న గుంపుల యొక్క అంతిమ లక్ష్యమై యున్నది.

**మన దేవుని యొక్క ఐక్యతలో ఉన్న నిగూఢమైన విషయాలను గూర్చి ఆలోచించుడి. అది గ్రహించడము నిజముగానే సాధ్యము కాని విషయము కదా? దేనినైతే పరిపూర్ణంగా అర్ధము చేసుకొనలేమో దానిని కూడా నమ్మగలము కదా అవునా? కాదా? విశ్వాసానికి సంబంధించి క్రైస్తవులు ఈ సూత్రమును పాటించుట ఎంత ప్రాముఖ్యమైన విషయము?**

సోమవారం ఆగష్టు 31

## లేఖనములలో చిన్న సమూహములను గూర్చి

చిన్న సమూహములుగా వున్న విశ్వాసులు ప్రార్థించడం, సహవాసములో గడపడం, ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం మరియు క్రీస్తు కొరకు కలిసి పనిచేయుట వంటి విషయాలెన్నింటిని గూర్చో బైబిలు వివరించుచున్నది. ఈ చిన్న సమూహముల వారికి దేవుడనుగ్రహించిన తలాంతులను పూర్తిగా ఆయన సేవ కొరకు వినియోగించుకొని మరియు బాధ్యతలను పంచుకొనే అవకాశమును కూడా పొందియున్నారు. ఎక్కువ పరిపూర్ణముగా ఆయన సేవలో వాడబడుటకు చిన్న గుంపులు ఎంతగానో దోహదపడతాయి.

**నిర్గమ 18:21-25 చదువుడి. మోషే మామగారైన ఇత్రో యిచ్చిన సలహా మేరకు మోషే పాటించుట ద్వారా ఎటువంటి ప్రాముఖ్యమైన మార్పులు అతడు చూడగలిగెను? ఆ ప్రణాళికకు ఎందుకంత ప్రాధాన్యత లభించింది?**

---------------------------------------------

---------------------------------------------

ఇశ్రాయేలు శిబిరములో ప్రతి వ్యక్తి పదిమంది ఉన్న ఒక గుంపులో భాగమైయుండెడి వారు. వారిని దైవ భీతి కలిగిన ఒక అధికారి నడిపించేవాడు. ఈ కొన్ని సందర్భాలలో సమస్యలు ఎదురవుతూ ఉండెడివి. ఆ చిన్న గుంపులు సహవాస కేంద్రములుగాను, సమస్యలను పరిష్కరించుకొని ఆత్మీయ జీవితములు ఎదుగుటకు కూడా సహాయపడేవి. ఇశ్రాయేలు కొరకు దేవుని యొక్క ప్రణాళికలను ఈ చిన్న గుంపులలో పంచుకొనుట ద్వారా అవి దర్శనములకు కేంద్రములుగా ఉండెడివి. ఇటువంటి చిన్న గుంపులో అందరు కలిసి ఒక బలమైన గుంపుగా ఏర్పడి వారికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొనుటయే కాకుండా వారి మధ్య

బాంధవ్యములు బలపడేవి. అందరు కలిసి పనిచేయాలనే దృష్టి కోణములో దిద్దుబాట్లు చేసుకొనేవారు. ఆ కాలములోను మరియు ఇప్పుడు కూడా ప్రజల సమస్యలలో చిక్కుకున్నప్పుడు ఇతరుల సహాయముతో వాటి నుండి బయలుపడటం సంభవిస్తుంది. చిన్న గుంపులోని సభ్యుల మధ్య చక్కటి ప్రేమ వాతావరణము అభివృద్ధి చెందుటయేగాక వారి మధ్యన సహవాసము పెరిగి ఆత్మీయముగా ఎదుగుటకు సమస్యలను పరిష్కరించుకొనుటకు వారంతట వారిలోనే అవకాశాలు లభిస్తాయి.

చిన్న సమూహములతో పరిచర్య చేసే నిపుణుల ప్రకారము ఒక్కొక్క గుంపులో 6-12 మంది ఉంటే చాలా ఆశాజనకమైన కార్యకలాపాలను వారి మధ్య కొనసాగించుననే భావమును వ్యక్తపర్చడం జరిగింది. వారి వారి గుంపులను ఏర్పాటు చేసుకొనుటలో మోషే మరియు యేసు కూడా ఇదే నమూనాను అనుసరించారు.

**లూకా 6:12,13; మత్తయి 10:1; మార్కు 3:13-15 చదువుడి. యేసు తాను ఏర్పరచుకున్న చిన్న గుంపు ఆయన సువార్త పరిచర్యకు ఏవిధముగా సహాయపడింది? ఆ విధముగా తన శిష్యులను పిలిచి ఏర్పాటు చేసుకొనుటలో కలిగే రెండు విధాలైన ప్రయోజనములేమిటి?**

----------------------------------------------------

----------------------------------------------------

యేసు తన శిష్యులను నియమించుకొనుటలో వారు ఆధ్యాత్మికముగాను ఆచరణ యోగ్యముగా వారిని సిద్ధపరచి లోకములో వారు చేయవలసిన పరిచర్యకు పంపించడము ఒక ప్రధాన లక్ష్యమైయున్నది. వారు యేసుతో కలిసి జీవిస్తూ సహవాసము చేసేటప్పుడు వారు దేవుని కృపలో ఎదుగుటకు దోహదపడేది. చిన్నచిన్న ఈ సమావేశములకు వారు పరిచర్య చేసేటపుడు అది కార్యసాధకమైన పరిచర్యయై యుండాలని నేర్చుకునేవారు. యేసు చుట్టూ ఉన్న ప్రజలకు ఏవిధముగా సేవ చేస్తున్నాడో వారు దినదినము చూసినప్పుడు, వారికి అనుగ్రహింపబడిన వరములను ఏవిధముగా వాడుకోవాలో యేసును చూచి నేర్చుకొనేవారు. యేసు దృష్టిలో చిన్నచిన్న గుంపులనగా వారు ఆధ్యాత్మికముగా పోషింపబడుటకు మరియు సువార్తను ప్రకటించుటకును అనువైన వారుగా తర్ఫీదు పొందుట అని ఆయన ఉద్దేశము.

**మీరు ఏదో ఒక సందర్భములో చిన్న గుంపుతో కూడిన ప్రజల మధ్య గడిపి యున్నారు. పరిస్థితులు ఏమైనా, ఎవరు ఎవరిని సంరక్షించేవారు మరియు ఎవరు అందరి మేలు కోరి పనిచేసే వారో ఆలోచించుడి. మన విశ్వాసమును దృష్టిలో పెట్టుకొని చిన్న గుంపులతో కలిసి సేవ చేసే అనుభవము ద్వారా ఏమి నేర్చుకున్నావు?**

### మంగళవారం సెప్టెంబరు 1

## పరిచర్య నిమిత్తము ఏర్పాటు చేయబడినది

**1కొరింథీ 12:12-25** చదువుడి. చిన్న గుంపులలో కలిసి సామరస్యముగా పని చేయుటెట్లో మానవ దేహము ఒక మంచి ఉదాహరణగా ఏవిధముగా పనికి వస్తుంది?

-------------------------------------------------

-------------------------------------------------

సంఘ జీవితములో ఆధ్యాత్మిక వరములకున్న ప్రాధాన్యతను గూర్చి బయలుపర్చడమే కాకుండా వాటిని ఏవిధముగా క్రమబద్ధీకరించవచ్చునో ఒక విధానమును పౌలు సూచించుచున్నాడు. క్రీస్తు దేహమును సాదృశ్యముగా తీసుకొని, ఆధ్యాత్మిక వరములను గూర్చి చర్చించుచు అది ఏవిధముగా పనిచేస్తుందో వివరిస్తున్నాడు.

మానవ శరీర నిర్మాణ శాస్త్రము మరియు శరీరములో ఉన్న వివిధ వ్యవస్థల విధులను వివరించే శాస్త్రములను అధ్యయనము చేయుటకు అవి క్రమబద్ధీకరించబడి యున్నవని తెలుసుకొనగలము. జీర్ణ క్రియ వ్యవస్థ, గుండె మరియు రక్త నాళముల వ్యవస్థ, శ్వాస క్రియకు చెందిన వ్యవస్థ, ఎముకల సముదాయానికి సంబంధించిన వ్యవస్థ మొదలైనవి అతి ప్రాముఖ్యమైన అవయవ వ్యవస్థలలో కొన్నింటిని ఇక్కడ పేర్కొనడం జరిగింది. మన దేహము సంకీర్ణ అవయవముల వ్యవస్థయైయున్నది. ఆధ్యాత్మిక వరములు శరీరములోని వివిధ రకములైన అవయవములు వంటివి అవయములు ఒక గుంపుగా లేక సంకీర్ణ వ్యవస్థగా క్రమబద్ధీకరించినపుడు అవి మంచి ఫలితములనిచ్చే విధముగా సమిష్టితో పనిచేస్తాయి. వాస్తవముగా చూచినట్లయితే ఒక్కొక్క అవయవ వ్యవస్థ దానంతటది ఒంటరిగా పనిచేయడమనునది ఉండదు. మన దేహము వేర్వేరు అవయవాల కలయికగా ఏర్పడిన ఏక మొత్తమువంటిది కాదు. దేహములో జరిగే ప్రతి జీవ క్రియ దేహమంతటికి క్షేమకరముగా ఉండునట్లు బహు దగ్గర సంబంధము కలిగి అన్ని అవయవాలు పనిచేస్తాయి.

ఈ పై వివరాలన్నియు మనకు కలిగిన ఆధ్యాత్మిక వరములను ఏవిధముగా ఉపయోగించుకోవాలో అనే విషయాన్ని మనకు వివరిస్తున్నాయి. ఒక వ్యక్తిగా ఏకాకిగా పనిచేసిన యెడల మనకు నిరుత్సాహము కలుగవచ్చు. అదే సమయములో ఒక గుంపునకు చెందిన వారమై యుండి అందరికి ఒకే రకమైన అభిరుచులు మరియు గురి కలిగి అందరము కలిసి పనిచేసినపుడు మన ప్రయాస మంచి ఫలితములను ఇవ్వడానికి దోహదపడుతుంది. మన దృష్టిని ఆ పనిపై గొప్పగా కేంద్రీకరించగలము.

చిన్న గుంపులు మనకు కలిగిన ఆధ్యాత్మిక తలాంతులతో పనిచేయుటకు అవసరమైన మంచి వాతావరణమును సృష్టించుకొని పనిచేయుట ద్వారా ప్రాంతీయ సంఘము యొక్క సువార్త పరిచర్య మంచి ఫలితాలతో ముందుకు కొనసాగుతుంది.

ఎలెన్ జి వైట్ చిన్న గుంపులుగా ఉన్న సభ్యులతో పనిచేయుటలో ఉన్న విలువను గూర్చి ఆమె మాటల్లోనే చూద్దాము “క్రైస్తవ సేవ ఫలితముగా ఒక సంఘములో అత్యధిక సభ్యులు ఉన్నచో వారిని చిన్న చిన్న గుంపులుగా విడదీసి వారి చేత సంఘమునకు ఉపయోగపడే సేవలను వినియోగించడమే కాకుండా అవిశ్వాసులకు సువార్తను ప్రకటించే బాధ్యత కూడా అప్పగించవలసియున్నది. ఒకవేళ ఒకే చోట ఇద్దరు లేక ముగ్గురు మాత్రమే

సత్యము తెలిసిన వారుంటే వారిని ఒక బృందముగా ఏర్పడి, వారి బంధము విడిపోకుండా ప్రేమయందును, ఐకమత్యము నందును ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచు, బలము నుండి అధిక బలమునకు వృద్ధి చెందుచు ఇతరులకు సహాయపడునట్లు ప్రోత్సహించుడి” -సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 7, పుటలు 21,22.

ప్రతి సంఘ సభ్యుడు ఆధ్యాత్మికముగాను, సహవాసమునందును వర్ధిల్లునట్లు చిన్న గుంపు ద్వారా జరిపే సువార్త పరిచర్యను దేవుడే అభిషేకించాడు. వారికివ్వబడిన తలాంతులను ఆయన సేవ కొరకు వినియోగించుకొనునట్లు అనుభవజ్ఞానము కలిగి ఉండాలి.

**ఎలెన్ జి వైట్ చెప్పిన విషయాలను పరిశీలించుడి. ప్రతి మాటను విశ్లేషించుడి. దైవికమైన ఈ సలహాను మీ సంఘములో ఏవిధంగా అమలు పర్చుదురు?**

బుధవారం సెప్టెంబరు 2

## నూతన నిబంధనలోని చిన్న గుంపులు

నూతన నిబంధన క్రైస్తవ సంఘము చాలా వేగముగా అభివృద్ధి చెందింది. కొన్ని సంవత్సరాల వ్యవధిలోనే చిన్న విశ్వాసుల గుంపుగా ఉన్న సంఘములోనికి వేల సంఖ్యలో దేవునిని ఆరాధించేవారు చేర్చబడ్డారు. ఆవిధముగా భారీ ఎత్తున విశ్వాసులు చేర్చబడుటకు, త్వరితగతిని సంఘము ఎదుగుటకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. యేసు యొక్క సువార్త పరిచర్యలో భాగముగా సువార్త విత్తనములు విత్తబడినాయి. మరియు శిష్యులు చేసిన బోధనల ద్వారా జన సమూహములు సువార్తను అంగీకరించుటకు సిద్ధపరచబడినవి. క్రీస్తు పరలోకమునకు ఆరోహణమైన తరువాత పెంతెకోస్తు దినమున విశ్వసించిన, ప్రార్థించుచున్న శిష్యుల మీదికి చాలా బలముగా పరిశుద్ధాత్మ దిగి వచ్చెను. నూతన నిబంధన సంఘము త్వరితగతిని అభివృద్ధి చెందుటకు అది చిన్న గుంపుగా నిర్మించుకొనుటకు అనేక కారణాలలో ఒక కారణమైనది. అలా ఏర్పడిన సమాజములే తేడాను తీసుకొని రాగలిగాయి.

**అపొ॥కార్య 18:1-5; 20:1-4 చదువుడి. పౌలుతో సన్నిహితముగా కలిసి పనిచేసిన వారి పేర్లను లూకా వ్రాయుటలో గల కారణమేమైయుంటుందని నీవనుకొనుచున్నావు?**

పౌలుతో కలిసి పనిచేసిన విశ్వాసుల యొక్క పేర్లను లూకా పేర్కొనడంలో కొంత ఆకర్షణ కనిపిస్తుంది. లూకా దృష్టిలో ప్రతివారు చాలా ప్రాముఖ్యమైన వారే. ఆయన వారిని గూర్చి పేర్లతోసహా తెలిపెను. సువార్తను గూర్చి ఆయా ప్రాంతములలో బహిరంగముగా వారు ప్రకటించారు. ఆ విధానము సంఘ సువార్త పరిచర్యకు ఎంతగానో సహాయపడింది. ఆయన పేర్కొన్న పేర్ల జాబితా చిన్నదైనా వారందరు కలిసి ఒక చిన్న గుంపుగా పనిచేయడములో ఉన్న ప్రాధాన్యతను అది వివరిస్తున్నది.

వారు ఒక్కొక్కరికి వేర్వేరు తలాంతులు కలిగినవారై యున్నారు. వారందరు వేర్వేరు నేపథ్యముల నుండి, సంస్కృతి సంప్రదాయముల నుండి వచ్చినవారు. అన్ని విషయాలను, అన్నివేళల ఒకే దృక్పథముతో చూచినటువంటి వారు కాదు. అయినప్పటికి క్రీస్తు యొక్క సేవ అభివృద్ధి చెందుటకు వారి సేవల ద్వారా అందించిన సహాయ సహకారముల వలన సంఘము త్వరితగతిని అభివృద్ధి చెందింది. వారికున్న నేపథ్యము బట్టి మరియు క్రీస్తుతో వారికి ఏర్పడిన వ్యక్తిగత అనుభవమును బట్టి క్రీస్తు యొక్క సువార్త పరిచర్యలో ఒక్కొక్కరు ఎంతగానో రాణించారు.

**అపొ॥కార్య 16:11; 15:40; అపొ॥కా 12:11, 12 పోల్చి చూడుడి. లూదియా మారుమనస్సు పొందిన వెంటనే ఆమె పౌలుకిచ్చిన ఆహ్వానమేమిటి? చెరసాల నుండి విడుదలైన తరువాత పౌలు మరియు పేతురు ఎక్కడికి వెళ్ళారు?**

వేర్వేరు గృహాలలో క్రమము తప్పకుండా నూతన నిబంధన విశ్వాసులు ప్రార్ధనలకు సమావేశమయ్యే వారు. క్రైస్తవ గృహాలు సంఘాభివృద్ధికి ప్రభావము చూపించగలిగే కేంద్రముగాను మరియు చిన్న గుంపుల సువార్త పరిచర్యకు మూలాలుగా ఏర్పడినవి?

**మీ గృహములో గాని, మీ ప్రాంతములో ఉన్న మీ స్నేహితునితో కలిసి ఒక చిన్న గుంపు సువార్త కేంద్రమును స్థాపించాలని ఎప్పుడైనా అనుకున్నావా? ఒకవేళ మీరు ఇప్పటికే ఒక చిన్న గుంపు సువార్త దళములో భాగస్వాములైయున్నట్లైతే మీ సబ్బాతుబడి తరగతిలో మీ అనుభవాలను పంచుకొనుటకు సిద్దపడుడి.**

గురువారం సెప్టెంబరు 3

## చిన్న గుంపులో ఉండే క్రియాశీల పద్దతులు

దేవుడు తన సంఘము అభివృద్ధి చెందుటకు చిన్నగుంపులను సాధనాలుగా వాడుకున్నాడు. ప్రజలు వారి సమస్యలను తెలియపర్చి వాటిని గూర్చి చర్చించి ఒకరికొకరు సహాయపడు విధముగా అవి క్షేమకరమైన స్థావరములుగా ఉండేవి. ఒకరినొకరు పరీక్షించుకునే పరిచర్యలో ఈ చిన్న గుంపు సమావేశాలు ఆధ్యాత్మిక ఎదుగుదలకు సహాయసహకారాలు అందించుటకు ఉపయోగపడేవి. ఒక సంప్రదాయబద్ధమైన భారీ బహిరంగ సువార్త సభలలో పాల్గొనుటకంటే అనేకమంది క్రైస్తవేతరులు గృహాలలో నిర్వహించబడుచున్న చిన్నచిన్న గుంపు ప్రార్ధన కూటములలో హాజరగుటకు ఎక్కువ సౌకర్యముగా ఉన్నట్లు భావిస్తారు.

**అపొ॥కా 4:31; 12:12 మరియు 20:17-19; 27-32 చదువుడి. ఈ నూతన నిబంధన గుంపులో ఉన్న వివిధ రకములైన అంశములను ఒక పట్టికగా వ్రాయండి. ఎటువంటి కార్యములలోవారు పాల్గొన్నారు?**

ఆదిమ క్రైస్తవులు ఇతరుల కొరకు విజ్ఞాపన పరిచర్య చేయుటకు, అందరి అవసరములనిమిత్తము ప్రార్ధించుటకు, మంచి క్రైస్తవ సహవాసములో పాల్గొనుటకు దేవుని వాక్యమును చదువుటకు, సువార్త సేవ చేయుటకు అవసరమైన సాధనములను సంపాదించుకొనుటకు, అబద్ద బోధకుల నుండి ఒకరినొకరు కాపాడుకొనుటకు మరియు అందరూ కలిసి బహిరంగ సువార్త సభలను నిర్వహించుటకొరకు, తర్బీదు నొందుటకు తరచుగా సమావేశమవుతూ ఉండేవారు.

చిన్న గుంపు సమావేశములు సమాజములలో మార్పును తీసుకొని వచ్చుటకు సహాయపడేవి. ప్రజలు వారికి కలిగిన వరములను ప్రజాసేవలో ఉపయోగించి పరిశుద్ధాత్మ శక్తిని ప్రభువు యొక్క హస్తములలో బలమైన ఆయుధముగా ప్రజలకు చూపుటలో చిన్న గుంపు సమావేశములు సహాయపడేవి.

**మత్తయి 9:37, 38 చదువుడి. పంటను గురించి యేసు ఏమి చెప్పెను? మరియు ఆ సమస్యకు ఆయన సూచించిన పరిష్కారము ఏమిటి?**

సువార్త ప్రకటించుటకు ఉన్న అవకాశములు చాలా తక్కువగా ఉన్నట్లు శిష్యులు భావించారు. అయితే యేసు మాత్రము గొప్ప అవకాశములున్నట్లు చూసాడు. ఒక శుభవార్తను యేసు తన శిష్యులతో పంచుకున్నాడు. "కోత విస్తారముగానే ఉన్నది" అని చెప్పి అక్కడ ఎదురైన సమస్యను చూపిస్తున్నాడు. పనివారు కొద్దిగా ఉన్నారు అని చూపించెను (మత్తయి 9:37).

అయితే దానికి క్రీస్తు తన పరిష్కార మార్గము సూచిస్తూ "తన కోతకు పని వారిని పంపుమని కోత యజమానుని వేడుకొనమని చెప్పెను" (మత్తయి 9:38). క్రీస్తు యొక్క ప్రార్ధనకు చిన్న గుంపు విశ్వాసులు జవాబైయున్నారు. క్రీస్తు యొక్క కోత పనికి పనివారి సంఖ్యను ప్రార్ధన ప్రాతిపదికను పెంచుకొనుటకు సహాయపడతాయి.

పరిచర్య చేయుట మరియు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుట అనునది చిన్న గుంపు విశ్వాసుల యొక్క గురియైయున్నది. ఈ విశ్వాసుల యొక్క అంతర్గత విషయాలకే పరిమితమై సువార్తను ప్రకటించే కార్య భారము వహించకపోయిన యెడల అవి త్వరగా కృశించిపోతాయి. అవి కేవలము గుంపులుగా చర్చించుకొనుటకు వారి అవసరాలను వారే తీర్చుకొనుటకు వాటి దృష్టిని కేంద్రీరించినట్లయితే అవి ఉనికిలో ఉండుటకు గల లక్ష్యములను చేరలేవు. చివరికి వాటి ఉనికిని వాటంతటవి కాపాడుకొనలేవు. చిన్న గుంపు విశ్వాసులు వారి సేవల ద్వారా ప్రజలను యేసు యొద్దకు నడిపించుటకు యేసునందు ప్రజలకున్న విశ్వాసములో వారిని తర్ఫీదు చేయుటకు, యేసు కొరకు వారు సాక్ష్యమిచ్చే విధముగా సిద్దపడుటకు అవి ఉపయోగపడాలి.

**నీ గృహములో ఒక చిన్న గుంపు సమావేశము ఏర్పాటు చేయుటకు దేవుడు నిన్ను పిలిచే అవకాశము ఉన్నదా? నీవు చేయాలని దేవుడు నిన్ను ప్రోత్సహించుచున్న దానికి క్రియాశీలకమైన రూపమునిచ్చుటకు నీవు ప్రార్ధింపవచ్చును కదా! నీ జీవితములో ఆధ్యాత్మికముగా మేలును పొందే సమయములో నీవుండి యుండవచ్చును. నీవే గ్రహించవలసియున్నది.**

**శుక్రవారం** **సెప్టెంబరు 4**

## అదనపు అధ్యయనము

కొన్ని సంవత్సరముల క్రితము చిన్న ఐరోపా సంఘము సువార్త సేవను ఆ ఖండము

వెలుపల ఉన్న పట్టణములో నిర్వహించాలనియు ప్రభువు కొరకు తనవంతు సేవను చేయాలని సిద్ధపడింది. ఆ సంఘములో వృద్ధి లేదు. అనేక సంవత్సరములు ఏ ఒక్కరు ఆ సంఘములో బాప్తిస్మము పొందలేదు. అదే పరిస్థితి కొనసాగినచో ఆ సంఘమునకు భవిష్యత్తు అంటూ ఏమీ ఉండేది కాదు. ఆ సంఘ కాపరియైన పాదిరి, సంఘ సభ్యులు ఎంతో చిత్తశుద్ధితో ప్రార్థించి, ఏమి చేస్తే బాగుంటుందనే ఉద్దేశముతో కొన్ని విషయాలను జాగ్రత్తగా పరిశీలించారు.

వారు నూతన నిబంధన గ్రంథమును చదివారు. అంతట ఒక చిన్న గుంపు సభ్యుల సంఘమును స్థాపించాలని నిర్ణయించుకున్నారు. సంఘమందున్న 9 మంది సభ్యులకు ఒక తలంపు వచ్చింది. వారు కలిసి ప్రార్థించుటకు తీర్మానించుకున్నారు. అటు తరువాత చిన్న గుంపు సభ్యులతో సువార్త పరిచర్య ఏవిధముగా చేయాలో అధ్యయనము చేసారు. వెంటనే ముందుగా వారి వారి గృహములను చిన్న గుంపు సభ్యుల సువార్త ప్రచార కేంద్రములుగా మార్చి వేయుటకు తీర్మానించుకున్నారు. వారికున్న తలాంతులను, దేవుడిచ్చిన వరములను ప్రభువు సేవలో ఏ విధముగా వాడుకోవాలో నేర్చుకొనుటకు కొంత సమయమును తీసుకున్నారు. ప్రార్థన మరియు ఆతిథ్యమిచ్చే పరిచర్యను వారి గృహాలలో ప్రారంభించారు. సేవలో భాగముగా పూర్వ ఎడ్వంటిస్టు సభ్యులను, స్నేహితులను, కుటుంబాలను దర్శించి వారి మధ్య దయతో కూడినసేవను ప్రారంభించారు. 9 గృహాలలో 9 చిన్న గుంపుల నాయకులు 40 మంది అతిథులకు బైబిలు పాఠాలు బోధించారు. పరిశుద్ధాత్మ వారి మధ్యన చేసిన సేవకు ఆశ్చర్యపోయారు. ఆ 40 మందిలో చివరికి 17 మంది సంఘములో బాప్తిస్మము పొందారు. నిర్జీవముగా ఉన్న ఒకప్పటి ఆ సంఘములో చిన్న గుంపుల సభ్యులు బ్రహ్మాండమైన మార్పును తీసుకొని రాగలిగారు. సంఘ సేవలో అనేకులు సంఘ సభ్యులను ప్రోత్సహించుట దేవుని యొక్క విధానములలో ఒకటైయున్నది.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మీ తరగతిలో చిన్న గుంపు సభ్యులు చేయు పరిచర్య విషయమై గురువారము పాఠము సందర్భముగా చర్చించండి. ఇంకా ఎటువంటి కార్యక్రమాలలో చిన్న గుంపునకు చెందిన సభ్యులు పాల్గొనగలరు? ఇంతకుముందు వాడుకొనని విధముగా చిన్న గుంపు సభ్యుల యొక్క తలాంతులు ఏవిధముగా ఉపయోగించుకుంటారు?
2. చిన్నగుంపు సభ్యులను బహిరంగ పరిచర్యకు ఎందుకు ప్రోత్సహించాలి? సంఘాలను బలపర్చుట, సంరక్షించుట వంటి సేవలు అవసరమైనను సువార్త ప్రకటించుట ఎందుకు ప్రాముఖ్యము ఇవ్వాలి?
3. చిన్న గుంపు సరిగా పనిచేయనిచో అలా ఎందుకు సంభవించిందో చర్చించండి.
4. ఐరోపాలో సంభవించిన సంఘటనను గూర్చి చర్చించండి. మంచి ఫలితాలను సాధించుటలో సభ్యుల యొక్క పాత్ర ఏమిటి? ఈ అనుభవముతో మీ ప్రాంతీయ సంఘములో మీరేమి చేయగలరు?

❖❖❖